
# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

మంగళవారం 16, సెప్టెంబర్ 2025


## హిందీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త**

రాష్ట్ర భాష హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకొని 16న మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం ఆదిలాబాద్ లో జరిగే హిందీ పర్వ్ 2025 కార్యక్రమంలో హిందీ భాష ప్రేమికులు, హిందీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హిందీ భాష సేవా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పేట్కులే పిలుపునిచ్చారు. సోమవారం ఆయన హిందీ భాష సేవాసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ ద్రోణాలే లతో కలిసి ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకాశవాణి కేంద్ర డైరెక్టర్ రామేశ్వర్ లను వారి వారి కార్యాలయాల్లో కలిసి పోస్టర్లను విడుదల చేయించి కార్యక్రమానికి హాజరు కావలసిందిగా ఆహ్వానించారు. దానికి స్పందించిన రాజకీయ నేతలు, జిల్లా అధికారులు జాతీయ భాష భాష సేవ కై హిందీ భాష సేవా సమితి సభ్యులు కంకణ బద్ధులై గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని జాతీయ భాష హిందీ సేవ చేయడం అందరి కర్తవ్యమని ,తప్పకుండా కార్యక్రమానికి హాజరవుతారని తెలిపినట్లు అన్నారు. కాగా ఉదయం 10:30 గంటల నుండి విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం , ఉపన్యాస, పాటల, నృత్య పోటీలు ఉంటాయని దాదాపు 50 పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు హిందీ ఉపాధ్యాయులు హాజరవుతున్నారని సుకుమార్ పెట్కులే తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరయ్యే హిందీ ఉపాధ్యాయులందరికీ జిల్లా కలెక్టర్ రాజర్షి షా , ఐటీడీఏ పీవో ఆదిలాబాద్ విద్యాశాఖ అధికారిని కుశుబు గుప్తా, లు ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాంస్కృతిక, భాషా సాహితి కార్యక్రమాలు ఉంటాయని హిందీ సాహితీవేత్తలను, హిందీ ఉత్తమ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు పండరినాథ్ ఏ. చంద్రశేఖర్, అశోక్, కే. ప్రథమ్ కానిందే అశోక్ పి .మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వేస్టేషన్‌ల అభివృద్ధి

- **మంచిర్యాలలో 26 కోట్ల రూపాయలతో అమృత్ భారత్ పనులు**
- **కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**

**నస్పూర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం ఎయిర్ పోర్టులను తలపించేలా రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేపట్టిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్‌లో వందే భారత్ 20101 నాగ్‌పూర్ సికింద్రాబాద్ రైలు స్టాపేజీని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, శాసనమండలి సభ్యులు అంజిరెడ్డి, డి.ఆర్.ఎం. గోపాల కృష్ణన్, రఘు, దక్షి ణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి శ్రీధర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మాట్లాడుతూ రైల్వే స్టేషన్లను ఎయిర్ పోర్టులను తలపించేలా తీర్చిదిద్దడం జరుగుతుందని, మంచిర్యాలలో 26 కోట్ల రూపాయలతో అమృత్ భారత్ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 2019లో దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా 150 వందే భారత్ ట్రైన్లను ప్రారంభించడం జరిగిందని, ఒక్కొక్క ట్రైన్ విలువ 130 కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్రంలో 5 వందే భారత్ ట్రైన్లను నడిపించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ నుండి పూణే, హైదరాబాద్ నుండి నాందేడ్ కు వందే భారత్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2014 ప్రణాళికలో తెలంగాణ రాష్ట్రానికి 258 కోట్లు కేటాయించడం జరిగిందని, 2025 సంవత్సరంలో 5 వేల 337 కోట్ల రూపాయల రైల్వే బడ్జెట్ కేటాయించడం జరిగిందని తెలిపారు. 80 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన 40 ప్రాజెక్టులలో భాగంగా 4 వేల 300 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్ పనులు పూర్తయ్యాయని, 42 వేల కోట్ల రూపాయల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయని, రాష్ట్రంలో రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఏ ప్రాంత అభివృద్ధి అయినా రైలు మార్గం, రోడ్డు మార్గం, విమాన మార్గాలతో ముడిపడి ఉంటుందని, ఆర్థిక అభివృద్ధిలో 11వ స్థానం నుండి 4వ స్థానంలో నిలిచామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి 1 లక్ష 50 వేల కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. దేశంలో నష్టాలలో ఉన్న రైల్వే శాఖను ప్రణాళిక ప్రకారం నడిపిస్తూ లాభాలలోకి తీసుకురావడం జరిగిందని, ప్రజల అవసరాల మేరకు స్టేషన్లలో రైళ్ల నిలుపుదల చేయడం జరుగుతుందని తెలిపారు. 3 కోట్ల 50 లక్షల రూపాయలతో మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంతం నుండి ఉదయం వేళలో హైదరాబాద్ కు ట్రైన్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమయంలో వందే భారత్ స్టాపేజీ ఇవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. మంచిర్యాల నుండి భక్తులు శబరిమలై వెళ్లేందుకు కేరళ ఎక్స్‌ప్రెస్ రైలును మంచిర్యాలలో హాల్టింగ్ చేయాలని కోరారు. 10 వేల కోట్ల రూపాయలతో రామగుండం యూరియా ప్లాంట్ రీఓపెనింగ్ చేయించడం జరిగిందని, మరొక ప్లాంట్ ఏర్పాటు చేసినట్లయితే యూరియా కొరత ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## చాత్రోపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం





**అసిఫాబాద్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**

ఆసిఫాబాద్‌లోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ బీఈడీ కళాశాల, శ్రీనిధి డిఎడ్ కళాశాల 2009 బ్యాచ్ కు సంబంధించిన ఛాత్రోపాధ్యాయులు ఆదివారం రోజున ఆత్మీయ సమ్మేళన్ని నిర్వహించారు. 16 సంవత్సరాల క్రితం ఛాత్రోపధ్యాయులుగా శిక్షణ పూర్తి చేసుకొని ఆయా రంగంలో స్థిరపడిన వారందరూ కలిసి వారి పూర్వ అనుభవాలను పంచుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. వారి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఎంతో సంతోషంగా ఉపన్యాసాలు ఇస్తూ గురువులను సన్మానించారు. ఈ కళాశాలలోని విద్యనే నేటి ఉన్నత స్థాయికి చేర్చిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు శ్రీనివాస్, గణేష్ ,శ్రీకర్, సమ్మిరెడ్డి ,మహేష్ ,కిరణ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్పత్తి లక్ష్యాల నిర్ణయం కోసం మందమర్రి ఏరియాలో టార్గెట్ కమిటీ పర్యటన

**మందమర్రి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త**

2026-27 ఆర్థిక సంవత్సరానికి మందమర్రి ఏరియా గనుల ఉత్పత్తి లక్ష్యాల నిర్ణయం కోసం ఏరియాలో టార్గెట్ కమిటీ పర్యటించారు. ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2026 నుండి మార్చి 2027 వరకు మందమర్రి లోని వివిధ గనులు సాదించవలసిన బొగ్గు ఉత్పత్తి, ఓబి తొలగింపు లక్ష్యాలను కార్పొరేట్ టార్గెట్ కమిటీ నిర్ణయిస్తుంది. సోమవారం మందమర్రి లోని జిఎం కార్యాలయంలోని సమావేశ గది నందు కార్పొరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్, జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జనరల్ మేనేజర్ కార్పోరేట్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా 2026-27 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను, బొగ్గు నాణ్యతను ఉత్పత్తి సాదించేందుకు అవసరమయ్యే యంత్రాలు, పని స్థలాలు, పరికరాలు, కావలసిన స్పేర్ పార్ట్‌ల గురించి కూడా కమిటీ సభ్యులు కుణ్ణంగా చర్చించారు. అదేవిదంగా బొగ్గు ఉత్పత్తికి అవసరమైన భూసేకరణ, దాని కోసం ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కారం మొదలగు అంశాల పై చర్చించారు. జనరల్ మేనేజర్ కార్పొరేట్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, కార్పొరేట్ టార్గెట్ కమిటీ కన్వీనర్ ఎ మనోహర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే వచ్చే ఏడాది కూడా మందమర్రి ఏరియాకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో ఉన్న భూగర్భ ఉపరితల గనులు తమ యొక్క ఉత్పత్తి లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధిస్తాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ సాయి బాబు, జనరల్ మేనేజర్ ఉపరితల గనులు సూర్యనారాయణ రాజు, జనరల్ మేనేజర్ భూగర్భగనులు రఘురాంరెడ్డి, జిఎం మార్కెటింగ్ టి శ్రీనివాస్, ఎస్.ఓ.టు జిఎం విజయప్రసాద్, ఏరియా ఇంజనీర్ బాలాజీ భగవతి జ, కేకే ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదీర్, ఎస్.ఈ ఐఈడి కిరణ్ కుమార్, ఎస్.ఈ సివిల్ రాము, కార్పొరేట్ టార్గెట్ కమిటీ సభ్యులు, డిప్యూటీ జనరల్ మేనేజర్‌లు, ప్రాజెక్ట్స్ గ్రూపు గనుల ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

### నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులు

బోథ్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక వాగ్దేవి జూనియర్ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థులు అధ్యాపకులు కాలేజ్ యాజమాన్య సభ్యులు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్ షిప్, బకాయలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్కాలర్ షిప్‌లు సకాలంలో చెల్లించకపోవడంతో విద్యార్థులు తమ చదువులు కొనసాగించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని కోరారు. తమ డిమాండ్లు నెరవేరేవరకు నిరసన కార్యక్రమాలు చేపడుతూనే ఉంటామని విద్యార్థులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజశేఖర్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, యాజమాన్య సభ్యులు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




### జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురలో సోమవారం "ఏక్ పేడ్ మాకే నామ్" కార్యక్రమంలో భాగంగా మాస్ ప్లాంటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు హాజరై, బాదం మొక్కను నాటారు. విద్యార్థులకు మొక్కల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రకృతిని రక్షించాల్సిన బాధ్యతను సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా పరిషత్ హై స్కూల్ భవనం శిథిలావస్థకు చేరిందని, కొత్త భవన నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు తమ తల్లి పేరిట ఒక్క మొక్కను నాటి ఆ మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో పర్యావరణ పరిరక్షణ కుటుంబ విలువల పట్ల అవగాహన పెంచే దిశగా మైలురాయిగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కోట ప్రసాద్, ఎంఈఓ వాసాల ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆత్రం ప్రమీల, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయ బృందం, పోషకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ పరామర్శ

రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ సోమవారం రామకృష్ణాపూర్ పట్టణం 15వ వార్డు కౌన్సిలర్ బింగి శివకిరణ్ అన్న గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకుని వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జ్యోతి నగర్‌లో ఇటీవల మృతిచెందిన పుల్లూరి భీమక్క కుటుంబాన్ని కలుసుకుని సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లె రాజు మాట్లాడుతూ, మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఎల్లప్పుడూ ప్రజలకు దగ్గరగా ఉంటారని, వారి బాధల్లో పాలుపంచుకోవడమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు.

### ఈఎన్సి నాయక్‌ను కలిసిన తుల అరుణ్

బోథ్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు భావనల శాఖ నూతన ఈఎన్సి మోహన్ నాయక్ ను ఎఐసిసి విచార్ విభాగ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ తుల అరుణ్ సోమవారం రాష్ట్ర రోడ్డు భావనల శాఖ హైదారాబాద్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సోనాల మండల కేంద్రంలో రోడ్డు నిర్మాణానికి సంబంధించిన పాలు అంశాలపై చర్చించడం జరిగిందనీ త్వరలో రోడ్డు పనులు ప్రారంభమవుతాయని ఈ సందర్భంగా ఈఎన్సి మోహన్ నాయక్ హామీ ఇచ్చినట్లు తుల అరుణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## పాటాగూడ, ఎనోలీ కొలంగూడ, గ్రామాలకు రోడ్డు వేయాలని కలెక్టర్‌కు వినతి

వాంకిడి సెప్టెంబర్ 15 ప్రభాతవార్త

గ్రామస్తులతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గుడిసెల కార్తీక్ మాట్లాడుతూ వాంకిడి మండలంలోని పాటాగూడ గ్రామపంచాయతీ పరిధిలో గల ఎనోలీ కొలంగూడ గ్రామానికి పీవీ టీజీ నిధులతో రోడ్డు మంజూరు అయినప్పటికీ అధికారుల అలసత్వం వలన ఆ రోడ్డు నేటికి పూర్తి కాకపోవడం వలన ఆ గిరి గ్రామ ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మధ్య కురిసిన భారీ వర్షానికి ఉన్న రోడ్డు దెబ్బ తినడం మూలంగా చిన్న చిన్న పనులకు కాలి నడకన వెళ్లాలన్న నడవలేని పరిస్థితి ఏర్పడింది దీని వలన కాలి నడకన కూడా వెళ్లడానికి కష్టంగా మారుతుంది కనీసం రాకపోకలు కొనసాగించడానికి తాత్కాలికంగా మొరంతో నైనా రోడ్డు బాగు చేసి రాకపోకలు కొనసాగించే విధంగా చూడాలని కోరారు, మంజూరైన రోడ్డును త్వరలో పనులను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు జిల్లా కలెక్టర్ అధికారులకు రోడ్డు వివరాలను తెలుసుకొని పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు అదే విధంగా గ్రామంలో వారం రోజుల నుండి మిషన్ భగీరథ నీరు రాక త్రాగు నీటికి చాలా ఇబ్బందులు పడుతున్నామని త్రాగు నీటి



సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులను పిలిచి గంట లోపు సమస్య పరిష్కారం కావాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వైస్ ప్రసిడెంట్ సీడం పగ్గు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ కోట్రంగే బాబూరావు, గ్రామ పటేల్ కోట్రంగే పోచయ్య, సీడం భీమ్రావు, ఆత్రం పోతా, సిడం కేశవరావు, ఆత్రం కట్టి తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ చైర్పర్సన్ స్వరూప కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ

బెల్లంపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



బెల్లంపల్లి మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ మునిమంద స్వరూప రమేష్ కుటుంబాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ పరామర్శించారు. ఇటీవల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మునిమంద స్వరూప తండ్రి మాదరబోయిన రాజం ఇటీవల అనారోగ్యం తో మృతిచెందారు. దీంతో సోమవారం రోజున మధ్యాహ్నం ఎంపీ వంశీ కృష్ణ బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మునిమంద రమేష్ నివాసానికి చేరుకుని స్వరూప, కుటుంబీకులను పరామర్శించారు. రాజం మృతికి ఎంపీ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఎంపీ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సబ్బని రాజనర్సు, ఎర్కల శ్రీనివాస్, ఎలిగేటి శ్రీనివాస్, గంధం రాజేందర్, కె.వి ప్రతాప్, బండి సదానందం యాదవ్, రఘునాదరెడ్డి, స్థానిక నాయకులు ఎరుకల శ్రీనివాస్ దూడపాక బలరాం తదితరులు ఉన్నారు.

## దోమల నివారణకు ఎసిఎం స్ప్రే

వేమనపల్లి, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

వర్షాకాలం దృష్ట్యా దోమల నివారణకు నీల్వాయి కస్తూరిబా బాలికల పాఠశాల, వేమనపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలలో సోమవారం రోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.రాజేష్ ఆధ్వర్యంలో దోమల మందు స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం దోమల వ్యాప్తిని దృష్టిలో ఉంచుకొని ఉన్నతాధికారులు సూచన మేరకు హాస్టల్‌లో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా దోమల నివారణకు ఎసిఎం స్ప్రే, ఐఆర్ఎస్ స్ప్రే చేయించడం జరిగిందని అన్నారు. వీరితో ఎస్ఓ మయూరి, హెచ్ఎం మాధవ్, ఇన్చార్జి హెచ్ఎం జ్ఞానేశ్వర్, సీహెచ్ఓ రాజారెడ్డి, హెచ్ఈవో శ్రీనివాస్, సూపర్ వైజర్ అపరంజి, హెల్త్ అసిస్టెంట్ లింగయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలను నాటుదాం, బావి తరాలకు స్వచ్ఛమైన గాలిని అందిస్తాం

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



జిల్లా పరిపాలన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి దీపక్ తివారి ఆదేశానుసారం కార్యక్రమాన్ని చేపట్టారు. మొక్కలను నాటుదాం బావి తరాలకు స్వచ్ఛమైన గాలిని అందిస్తాం ఏక్ పేడ్ మాకా నాం అనే నినాదంతో ప్రభుత్వం మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలురు)లో మొక్కలు నాటడం జరిగింది. నాటిన ప్రతి మొక్కను సంరక్షి ంచుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణు తెలిపారు. ఈ కార్యకార్యక్రమంలో పిఎస్ హెచ్ఎం ప్రేమలత, ఉపాధ్యాయులు కిషన్, కిరణ్, అనిత, వందన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోకు వినతి పత్రం

బోథ్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త



పెన్షన్లు నూతన పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదించాలని సోమవారం మండలంలోని స్థానిక రెవెన్యూ అధికారికి వికలాంగుల హక్కుల పోరాట సమితి మాదిగ రేషన్ పోరాట సమితి డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అధికారంలోకి రాకముందు సామాజిక చేయూత పెన్షన్ దారులైన రాష్ట్రంలోని 45 లక్షల మంది వికలాంగులకు బీడీ, చేనేత, గీత, కార్మికులకు రాష్ట్రంలోని దాదాపు 12 లక్షల మందికి కొత్త నూతన పెన్షన్లు మంజూరు చేయాల్సి ఉండగా మంజూరు చేయకపోగా పెన్షన్లు పెంచడం లేదు వికలాంగులకు 6000 ఆచీత స్థితిలో ఉన్న 100 వికలాంగులకు 15వేల రూపాయలు బీడీ, నేత ,గీత కార్మికులు 4000 రూపాయలు పెంచాలని డిమాండ్ చేస్తూ గత రెండు నెలలుగా రాష్ట్రంలో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం జరుగుతుందని సందర్భాన్ని గుర్తుచేస్తూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెన్షన్లు పెంచుతామని ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడిచిన రాష్ట్రంలోని 45 లక్షల మంది పెన్షన్ దారులను నూతన పెన్షన్ చేయాల్సిన లక్ష మంది అర్హులను మోసం చేయడానికి పూనుకున్నారని వెంటనే నూతన పెన్షన్లు మంజూరు చేసి పెన్షన్లు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నూతన పెన్షన్లు మంజూరు చేయాలని లేనియెడల మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎ పోరాటమైన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కూడాల స్వామి, జిల్లా నాయకులు రవి, వికలాంగుల హక్కుల పోరాట సమితి మహబూబ్, రమేష్, రాజేశ్వర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా హిందీ భాషా దినోత్సవం

కాగజ్‌నగర్, సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో జాతీయా హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకొని హిందీ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీదేవి మాట్లాడుతూ భారత ప్రభుత్వం హిందీని అధికార భాషగా గుర్తించినందున హిందీకి ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. హిందీ నేర్చుకోవడం ద్వారా దేశవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు పొందడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు. హిందీ విభాగ అధిపతి డి.జనార్ధన్ మాట్లాడుతూ హిందీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం పలువురు విద్యార్థులు ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.డి.లక్ష్మినరసింహం, అధ్యాపకులు ఇ.శారద, టి.దత్తాత్రేయ, జె.మహేశ్, డి.సంతోష్ బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.